రోడ్లు,సాగునీరు,తాగునీటిపై ప్రత్యేక దృష్టి

చెప్పిన మాట నిలబెట్టుకుంటాం :ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:
వి.కోట మండలంలో ఎమ్మెల్యే పర్యటన నాలుగో రోజుకు చేరుకుంది. ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తప్పకుండా అమలు చేస్తామని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. "మీ ఊరికి –మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా శనివారం వీకోట మండలంలోని బోయ చిన్నాగానపల్లి, చింతమాకులపల్లి పంచాయతీలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. చింతమాకులపల్లి నుంచి పర్యటన ప్రారంభించి కుదవగడ్డ, కే.గొల్లపల్లి గ్రామాల్లో పర్యటించి, రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. అదేవిధంగా విల్లుపురం రహదారి నుంచి సుద్దల కుప్పం -- ఎస్.బండపల్లి వరకు కే.గొల్లపల్లి మీదుగా రూ.1.30 కోట్లతో నిర్మించిన సీసీ రహదారిని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతమాకులపల్లి గ్రామానికి చెందిన అజ్జప్ప అనిల్ కుటుంబం వైకాపాను వీడి ఎమ్మెల్యేసమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరింది. అనంతరం పసలమంద, కాంచి మిట్టపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాల భవనాలను పరిశీలించి, మధ్యాహ్న భోజ

న పథకంఅమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరువాత బోయచిన్నాగానపల్లి పంచాయతీలోని నాయకనేరి, లింగాపురం, కొత్తూరు, కడతనాయనపల్లి, బొమ్మనపల్లి గ్రామాల్లో కూడా పర్యటించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొంటూ, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి,సాగునీటి సదుపాయాలు,ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. హార్టికల్చర్ పంటల సాగును ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పర్యటనలో భాగంగా గ్రామస్థులు వ్యక్తిగ త సమస్యలతో పాటు మౌలిక వసతుల పై వినతిపత్రాలు అందజేశారు. వాటిలో కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, నాయకులు బాలాజీ, రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్ గౌడ్, సోమ శేఖర్, ధీరజ్, శభారీష్, మురుగేష్, జనార్దన్, మైనారిటీ నాయకులు అక్మల్, రూహుల్లా, ఉమర్ పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కుప్పం పట్టణములోని టిడిపి కార్యాలయంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దాము, వెనుకబడిన వర్గాల విభాగ అధ్యక్షుడు నాగభూషణం, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ నబి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కుప్పంలో మెగా కంటి పరీక్షా శిబిరం

ప్రజల నుంచి విశేష స్పందన

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11:
లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో పిఇఎస్ ఆసుపత్రి వైద్య బృందం పర్యవేక్షణలో కుప్పంలో మెగా కంటి పరీక్షా శిబిరం ఘనంగా నిర్వహించ బడింది. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో వైద్యులు ప్రాథమిక కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు తగ్గిన వారిని గుర్తించారు. అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయించు కోవాలని సూచించారు.స్వల్పంగా చూపు సమస్యలు ఉన్న వారికి కంటి అద్దాలు వినియోగించుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్పర్సన్‌డ అడ్వైసర్ మహేష్ అంబా, ప్రో.సీతారాం, వైస్ ప్రెసిడెంట్ సెల్వం మాట్లాడుతూ వృద్ధులకు కంటి చూపు అత్యంత ముఖ్యమని తెలిపారు. వయస్సు పెరుగుతున్న కొద్దీ కంటి సమస్యలు సాధారణంగా వస్తాయని, అందుకే తరచూ కంటిపరీక్షలు చేయించు కోవడం అవసరమని పేర్కొన్నారు. సమాజ సేవే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 120 మందికి ప్రాథమిక కంటి పరీక్షలు నిర్వహించగా,15 మందిని ఉచిత శస్త్రచికిత్స కోసం ఎంపిక చేశారు. అదేవిధంగా,శిబిరానికి హాజరైన రోగులు, వారి వెంట వచ్చిన వారికి లయన్స్ క్లబ్ తరఫున భోజన సదుపాయం ఏర్పాటు చేసి,అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేట ర్ చరణ్,సభ్యులు సెంథిల్ కుమార్, జయరాంనాయుడు, ఏకాంబరం, ప్రో. సీతారాం,పిఇఎస్ ఆసుపత్రి వైద్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మరియు స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

ఎన్ఎఎసి నాణ్యత ప్రమాణాలు, గుర్తింపు సంస్కరణలపై అవగాహన సదస్సు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:
కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో నాణ్యత ప్రమాణాలు, గుర్తింపు సంస్కరణలపై అవగా హన సదస్సు నిర్వహించారు. కళాశాల సి.వి.రామన్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అంతర్గత నాణ్యత భరోసా విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ శిబిరంగా చేపట్టారు. ఈ సదస్సులో గ్రామీణ విద్యా సంస్థకు చెందిన విశిష్ట ఆచార్యుడు ఎం.జి. సేతు రామన్ ముఖ్య వక్తగా పాల్గొని నాణ్యత ప్రమాణాలు,గుర్తింపు విధానంలో చోటు చేసుకున్న తాజా మార్పులపై సమగ్రంగా వివరిం చారు. కొత్తవిధానాలు, నాణ్యత ప్రమాణాల అమలుద్వారా విద్యాసంస్థల అభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపప్రిన్సిపాల్, పరిశోధన విభాగఅధికారి, విభాగాధిపతులు, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల, డిగ్రీకళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరం ద్వారా సంస్థ నాణ్యతను మెరు గుపరచడం, తాజా మార్గదర్శకాలతో అనుసంధానం సాధించేందుకు విలువైన సూచనలు లభించాయి. పాల్గొన్న వారి చురుకైన భాగస్వామ్యం సంస్థ విద్యా ప్రమాణాల పెంపు పట్ల ఉన్న కట్టుబాటును ప్రతిబింబించింది.

టిడిపి కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11:
కుప్పం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు మునిరత్నం, పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ సురేష్ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పూలే చేసిన సేవలను స్మరించుకుంటూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. యువత పూలే ఆశయాలను అనుసరించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓయల్ యువర్ డిఎం

శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలోని ఆర్టీసీ డిపో నందు ఆర్టీసీ డిపో మేనేజర్ రేవతి డైల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖలు ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలికవసతులు, పట్టణంలో బస్సు స్టాపింగ్‌లపై పలు సలహాలు సూచనలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ రేవతి మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో నందు తమ ఆధ్వర్యంలో డయల్ యువర్ డిఎం అని కార్యక్రమాన్ని నిర్వహించామని. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్ డిపో ప్రాంగణంలో ప్రజలకు మెరుగైన వసతులు పరిశుభ్రత మంచినీటి సదుపాయం శ్రీకాళహస్తిలో బస్సులు ప్రయాణించేటప్పుడు ఎటువంటి సదుపాయాలు కావాలో అనే అంశాలపై కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. అనేక మంది ప్రజలు తమ బస్టాండ్ నందు మౌలిక వసతులు ప్రయాణికులను ఆనందపరిచే విధంగా ఉన్నాయనీ తెలియజేయడం ఆనందం గా ఉందన్నారు. శ్రీకాళహస్తి నుంచి పిచ్చాట్టూరు వరకు మరిన్ని బస్సు సౌకర్యాలు కావాలని తెలియజేసారని. మరిన్ని బస్సులు శ్రీకాళహస్తి టు పిచ్చాట్టూరు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. శ్రీకాళహస్తిలో బస్సులు నిర్దిష్ట బస్టాండ్ నందు నిలవడం లేదని వాటిపై ఫిర్యాదు చేశారని వాటిని తమ ఆర్టీసీ నందు పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లకు తెలియజేసి ప్రతి బస్టాప్ వద్ద బస్సులు నిలిపే విధంగా కార్యాచరణ చేపడతామన్నారు. బస్టాండ్ లోని మౌలిక వసతులు పరిశుభ్రత, మంచినీరు ప్రయాణికులకు వసతిగా ఉన్నాయని తెలియజేసిన ప్రయాణికులకు ఆమె ధన్యవాదాలు చెప్పారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షిత ప్రయాణం అని కాబట్టి ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో నందు ప్రయాణం చేయవలసిందిగా కోరారు.

బహుజనుల బాంధవుడు మహాత్మ జ్యోతిరావు పూలే

పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:
అన్నమయ్యజిల్లా పీలేరు జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించు కొని వైఎస్ఆర్సిపి నాయకులు పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక యుగవైతాళికుడు దేశ ప్రథమ సామాజిక తత్వవేత్త, భారతదేశ మహిళ విద్యా పితామహుడు, గాంధీ కంటే ముందే మహాత్ముడిగా జన నీరాజనం అందుకున్న పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, భారత దేశంలో సామాజిక సంస్కరణ సమానత్వం కోసం వారు చేసిన కృషి వెలకట్టలేనిది తుది శ్వాస వరకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడినయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్రఅధికార ప్రతినిధి సుంకర, చక్రధర్, ఉదయ్, ఆనంద్, పెద్దిరెడ్డి, ద్వారక నాథరెడ్డి జయరామచంద్రయ్య, టిఎల్ వెంకటేష్, సీకేఎర్రమరెడ్డి, చిన్నఎల్లప్ప, కాలనీ చిన్న ఉబేద్,అబీద్,మల్లికార్జున, పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:
ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్ఆర్ పురం మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం నిర్మూలనకు దళితుల అభ్యున్నతికి కృషి చేశారు జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ సిద్దయ్య శెట్టి జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు నాగరాజు గజేంద్ర ధనరాజ్ యేసునాథన్, నాయకులు పాల్గొన్నారు.

చదువుతో చైతన్య తీసుకొచ్చిన మహనీయుడు జ్యోతిరావు పూలే.

పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:
భారతదేశంలో ప్రజలను చదువుతో చైతన్యం తెచ్చిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం, జిల్లా గౌరవ అధ్యక్షులు మణి, మహిళా అధ్యక్షురాలు సరస్వతి, దప్పు కళాకారుల సంఘం నాయకులు గుర్రం సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అందులో భాగంగా శనివారం పలమనేరు పట్టణంలో గల జాతీయ మానవ హక్కులు కార్యాలయము నందు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 18 27 ఏప్రిల్ 11న మహారాష్ట్ర పూణేలో జన్మించారని గుర్తు చేశారు. ఆయన మొదట ఉపాధ్యాయుడిగా ఉంటూ పూర్వకాలములో మహిళలు చదవకూడదని ఆంక్షలు ఉన్నా వాటిని ఎదిరించి తన భార్యకు చదువు నేర్పించి మహిళలకు చదువు నేర్పించాలని పట్టుబట్టిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అసమానతులకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, పేదలు, బలహీనవర్గాల వారిలో చైతన్యం నింపడానికి సంకల్పించారన్నారు. పూణేలో పాఠశాల నిర్మించి తన భార్య సావిత్రిబాయిని టీచర్గా నియమించి మహిళలకు చదువును కొనసాగించిన మహా పురుషుడు జ్యోతిరావు పూలే అన్నారు. శూద్రులు, అతిశూద్ర కులాల్లో పురుషులతో సమానంగా మహిళలు విద్యావంతులు కావాలని అప్పట్లోనే పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే లాంటివారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సాంబశివ, శివన్న, ఆనంద్, సురా శ్రీనివాసులు, రత్నమ్మ, నారాయణ శెట్టి అమానుల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:
సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు సూళ్లూరుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వెనుకబడిన వర్గాల విభాగ కార్యదర్శి పిచ్చుక సూరిబాబు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్య కోసం పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పూలే ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అత్తిరాల కిరణ్ కుమార్ గౌడ్,జిల్లా కార్యదర్శి విజయ, కృష్ణమూర్తి, కోటయ్య గౌడ్, గ్రామీణ కార్యదర్శి వాసు కుమార్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, సాగర్,శివ తదితరులు పాల్గొన్నారు.

కోళ్లమిట్ట వద్ద భారీఅగ్ని ప్రమాదం

కట్టెల దొడ్డిపై స్థానికుల ఆందోళన

సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్11:
సూళ్లూరుపేట పట్టణంలోని కోళ్ల మిట్ట వంతెన సమీపంలో ఉన్న కట్టెల దొడ్డిలో శనివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. నివాసాల మధ్యలోనే ఈ దొడ్డి ఉండటంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి సమీప ఇళ్లకు ముప్పు ఏర్పడింది. మంటలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు. తృటిలో పెద్ద ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. నివాసాల మధ్యలో కట్టెల దొడ్డి ఏర్పాటు చేయడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి దొడ్డులు పట్టణ పరిధిలో ఉండటం ప్రమాదకరమని, వాటిని జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

మాజీ ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు

ఆరోపణలు మానుకోవాలని హెచ్చరిక చేసిన టిడిపి నాయకులు

వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11

వి.కోట మండలంలో మాజీ ఎమ్మెల్యే నిర్వహించిన సమావేశం పై స్పందిస్తూ పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో చేసిన అభివృద్ధి పనులను విస్మరించి అనవసర ఆరోపణలు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. 2014లో చేపట్టిన పనులపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, శిలాఫలకాలు ఏర్పాటు చేసిన విషయాన్ని గమనించలేదా అని ప్రశ్నించారు. శిలాఫలకాలు ధ్వంసం చేయడం ప్రత్యర్థి పార్టీ సంస్కృతి కాదా అని నిలదీశారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా సాగునీరు సరఫరా చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం కూడా నిరంతరాయంగా నీరు ప్రవహిస్తోం

దని తెలిపారు. అంబేద్కర్ భవన్, బీసీ భవన్, క్రీడా సముదాయం, షాదీఖానా, శీతల గిడ్డంగి వంటి అనేక అభివృద్ధి పనులు గతంలోనే ప్రారంభిం చామని, వాటిని ఆపివేసి ఇప్పుడు విమర్శలు చేయడం తగదని అన్నారు. ప్రజలమద్దతు పెరుగుతున్నందునే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలు పై అనవసర వ్యాఖ్యలు చేయకుండా వాస్తవాలను తెలుసుకో వాలని సూచించారు. గతంలో కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిన ఘటనలను గుర్తు చేస్తూ, తమ పాలనలో అలాంటి చర్యలు ఎప్పుడూ జరగలేదని తెలిపారు. భూకబ్జాల ఆరోపణలపై స్పందిస్తూ, వాస్తవాలు బయటపెడితే నిజాలు వెలుగులోకి వస్తాయని హెచ్చరించారు. ఇతరులపై విమర్శలు చేసే ముందు తమ నాయకులను నియంత్రించుకోవాలని సూచించారు. అనవసర ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే కు గట్టి హెచ్చరిక చేశారు.

అంతరాష్ట్ర దోపిడీ ముఠా నాయకుడు పల్సర్ బాబు అరెస్ట్

కారం చల్లి బంగారు గొలుసుల దోపిడీ కేసు ఛేదన

సూళ్లూరుపేట,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఏప్రిల్11: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర నగల దుకాణంలో ఇటీవల జరిగిన దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. కళ్లలో కారంచల్లి 112 గ్రాముల బంగారు గొలుసులను దోచుకెళ్లిన ఘటనలో తమిళనాడుకు చెందిన అంతరాష్ట్ర దోపిడీ ముఠా నాయకుడు పల్సర్ బాబును అరెస్ట్ చేశారు. నిందితుడు వద్ద నుంచి సుమారు 14 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు అధికారి ఆదేశాలతో ఉపాధికారి పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్, ఉప ఇన్స్పెక్టర్లు అజయ్‌కుమార్, కొండప్ప నాయుడు బృందం సత్తివేడు సమీపంలో నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడిపై గతంలోనే 24 కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును తక్కువ కాలంలోనే ఛేదించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

పులిగుండు అభివృద్ధికి 79 ఎకరాల భూమి కేటాయింపు

టీడీపీ నేతల హర్షం

పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:

మండలంలోని ప్రముఖ పర్యాటక, పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన పులిగుండు అభివృద్ధికి ప్రభుత్వం భూమి కేటాయించడంతో పెనుమూరు మండల తెలుగు దేశంపార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీకార్యాలయంలో మండల అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు ఆధ్వర్యంలో శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రయ్యనాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునాయకత్వంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధికార్యక్రమాలు చేపడు తున్నారని తెలిపారు. ఆ అభివృద్ధిలో భాగంగా పర్యాటక రంగాన్ని కూడా పురో గతి పథంలో నడిపించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి భూములు కేటాయిస్తున్నార ని చెప్పారు. పులిగుండు ప్రత్యేకతను గుర్తించిన గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ట్విట్టర్ ద్వారా స్పందించడం, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చురుకుగా స్పందించి పులిగుండు వద్ద 79 ఎకరాల భూమిని టూరిజం అభివృద్ధికి కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పులిగుండు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం. థామస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటు కార్య దర్శి తలారి రెడ్డెప్ప, తెలుగుయువత మండలాధ్యక్షుడు చిరంజీవిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు పంగుళూరు సురేష్ బాబు, గురప్ప నాయుడు, రాజగోపాల్ నాయుడు, గంగాధర నాయుడు, తులసి నాయుడు, శ్రీనివాసులు చౌదరి, రెడ్డెప్ప నాయుడు, డిష్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పెనుమూరు మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా.వి.ఎం. థామస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పెనుమూరు మండల టిడిపి అధ్యక్షులు రుద్రయ్య నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అలరించిన ఉత్తర గోగ్రహణం భక్తుల సందడి

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఏప్రిల్ 11:

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం తిరుమలయ్యపల్లి పంచాయతీ పరిధిలోని మొరవ గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఉత్తర గోగ్రహణం విశేషంగా ఆకట్టుకుంది. మేళతాళాలు, మంగళ వాయిద్యాల మధ్య భక్తి ప్రపత్తులతో కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి వేణుగోపాలపురానికి చెందిన మాజీ సర్పంచ్ భారతి, చిన్నస్వామి, యువనాయకుడు రాము ఉభయాదారులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా యువత కార్యదర్శి బోడిరెడ్డి నరేష్ రెడ్డి, సీనియర్ నాయకుడు రవిరెడ్డి, నియోజ కవర్గ వైద్య విభాగం అధ్యక్షుడు కోలారు వెంకట ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు విశేషంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

పేదలకు వెలుగునిచ్చిన సేవా కార్యక్రమం

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:

సర్వేంద్రియాలలో కన్ను ముఖ్యమని, అన్ని దానాలలో కంటి దానం శ్రేష్ఠమని పేర్కొంటూ, సాయి మాత సేవ ట్రస్ట్ కుప్పంలో ఎం.ఎఫ్.సి జూనియర్ కాలేజీలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం పేదలకు వరంగా నిలిచింది. శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై, అరవింద్ కృష్ణస్వామి ఆధ్వర్యంలోని సంస్థ, జిల్లా అంధత్వ నివారణ సంస్థల సంయుక్త సహకారంతో ఈ శిబిరం జరిగింది. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కంటి చూపు లేకపోతే మనిషి జీవితం అంధకారమవుతుందని, అలాంటి పరిస్థితుల్లో ఉచిత కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు నిర్వహించడం గొప్ప సేవ అని అభినందించారు. ప్రపంచ

ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆసుపత్రి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంటి శస్త్రచికిత్సలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మొబైల్ శస్త్రచికిత్స వాహనంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తక్కువ

సమయంలోనే కంటి శస్త్రచికిత్సలు నిర్వహించే సౌకర్యం కల్పిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్పిత, గంగాధర్, గజేంద్రకుమార్ వర్మ, రంజిత్, జగదీష్ బాబు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, సలహా సభ్యులు రాజకుమార్, సతీష్, సుగుణమ్మ, 11వ క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కౌన్సిలర్లు హంస సోమశేఖర్, సోమశేఖర్, వేలు, సత్యేంద్ర శేఖర్, ఆనంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో ప్లాస్టిక్ తనిఖీలు నిబంధనలు అతిక్రమిస్తే

భారీ జరిమానాలు తప్పవు.. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, శ్రీఏప్రిల్ 11:

కుప్పం పురపాలక సంఘం పరిధిలో శనివారం రోజు పలు దుకాణాలు, కాయగూరల షాపులు, హోటళ్లలో ప్లాస్టిక్ వాడకంపై పురపాలక అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పురపాలక కమిషనర్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సానిటరీ సిబ్బంది కలిసి దుకాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణదారులకు అవగాహన కల్పిస్తూ ఇకపై ఇటువంటి ప్లాస్టిక్‌ను అమ్మినా, వాడినా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లలో ప్లాస్టిక్ ఉపయోగించి ఇడ్లీలు ఉడికించరాదని స్పష్టం చేశారు. కాయగూరల దుకాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణానికి అనుకూలమైన కవర్లు మాత్రమే ఉపయోగించాలని ఆదేశించారు. ఇకపై ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తామని, ప్రజలు, దుకాణదారులు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

నవయుగ వైతాళికుడు మహాత్మ

జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 11:

సామాజిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా వి.కోటలో ఘనంగా నివాళులు అర్పించారు. భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో నాయకులు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఉలగనాథన్ గణపతి మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యా హక్కు, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత సంస్కర్తగా పూలే నిలిచారని పేర్కొన్నారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి సామాజిక చైతన్యానికి మార్గదర్శకుడిగా నిలిచిన ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి దారి దీపం లాంటివని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి దొరస్వామి, జిల్లా నాయకులు సురేంద్రబాబు, నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ శ్రీనివాసులు, అంజి, ఎస్టీ జిల్లా నాయకుడు బాలాజీ పాల్గొన్నారు.

మిరియాల బాబా గౌసియా ఆశ్రమం విచ్చేసిన

హై కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు

రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:

మిరియాల బాబా గౌసియా ఆశ్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీనివాసు రాజు, హై కోర్టు న్యాయవాది షేక్ బాజీ, బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, తిరుపతి జిల్లా బీజేపీ మైనారిటీ అధ్యక్షులు ఎస్ మస్తాన్ విచ్చేసారు. వారిని ఆశ్రమ పీఠాధిపతి ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ, ఆశ్రమ ట్రస్టీలు ఘనంగా స్వాగతం పలికారు, పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ప్రత్యేక ఫాతెహా నిర్వహించి వారిని ఆశీర్వదించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. విచ్చేసిన ప్రముఖులు ఆశ్రమాన్ని కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తున్నందుకు పీఠాధిపతి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ రేణిగుంట అధ్యక్షులు రైటర్ మహబూబ్ బాషా, ఆశ్రమ శిష్యబృందం సత్తార్ ఖాదరీ, జిలానీ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో 15న గృహ ప్రవేశానికి సిద్ధంగా టిట్కో ఇళ్లు

శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:

శ్రీకాళహస్తి పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిట్కో గృహాల గృహప్రవేశం ఈనెల 15వ తేదీన అత్యంత వేడుకగా నిర్వహించి లబ్ధిదారులకు టిట్కో గృహాలను అందజేస్తున్నామని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతిని పురస్కరించుకొని ఈ నెల 15వ తేదీన 1648 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పేదలకు నేడు లక్ష గృహాలను అందించనుంది. 2017-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే చాలా వరకూ టిడ్కో గృహాల నిర్మాణం పూర్తయింది. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణ మున్న ఫ్లాట్లతో గృహ సముదాయాలు నిర్మించారు. మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు చేతికందించాల్సిన సమయంలో ప్రభుత్వం మారింది. 2019 తర్వాత వైఎస్సార్సీపీ ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఐదేళ్లు కాలక్షేపం చేసి లబ్ధిదారుల్ని ఇబ్బందులకు గురిచేసింది. ఆ పార్టీ రంగులు వేసి ఆర్భాటం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టింది. నిధులు కేటాయించి సకాలంలో పనులు పూర్తిచేసింది. సిమెంటు రోడ్లు, తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ సదుపాయం ఇలా అన్ని వసతులతో లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తోంది. కూటమి ప్రభుత్వం7 అధికారంలోకి వచ్చిన తర్వాత 21 నెలల్లో రెండోసారి ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతోంది. 3 లక్షల ఇళ్లను గతేడాది లబ్ధిదారులకు అప్పగించామని. ప్రస్తుతం రాష్ట్రంలో లక్ష టిడ్కోగృహాలతో పాటు కాలనీల్లో నిర్మించిన లక్షన్నర ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తున్నారు. ఇది కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలనకు నిదర్శనం అని, పరిపాలన రక్షకుడు ప్రజారక్షకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలా తను ఇచ్చిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలియజేశారు.

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 11:

శ్రీకాళహస్తి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఆయన బడుగు బలహీన వర్గాలకు 19వ శతాబ్దంలో సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కులు, మహిళల విద్య కోసం విశేష కృషి చేశారని ఆయన ఆశయ సాధనకై నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సుపరిపాలన అందజేసున్నారని తెలియజేశారు.రాష్ట్రమంతటా పండుగ వాతావరణం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్రంలో ప్రతి తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు వాడవాడల జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలూరు శ్రీనివాస్ రెడ్డి, రేణు కమ్మ బీసీ సెల్ స్టేట్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143